ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 03 సంచిక -24 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 05 జనవరి 2026

# మాతృభాష మన సంస్కృతికి ప్రతీక




**గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలలో సీఎం చంద్రబాబు**

**రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి**

**ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వ్యాఖ్య**

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటిచెప్పారని కొనియాడిన సీఎం**

**గుంటూరుజనవరి 05 ఆంధ్ర ప్రగతి**

మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరిస్తే మన ఉనికినే కోల్పోయినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజులుగా జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. మిగతా 2లో...



## ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు బెయిల్ నిరాకరణ




**2020 ఢిల్లీ అల్లర్ల కుట్ర కేసులో ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌కు చుక్కెదురు**

**వీరిద్దరి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన సుప్రీంకోర్టు**

**ప్రాథమిక ఆధారాలున్నాయని, ఉపా చట్టం నిబంధనలు వర్తిస్తాయని వెల్లడి**

**ఇదే కేసులో ఐదేళ్లుగా జైలులో ఉన్న మరో ఆరుగురు నిందితులకు బెయిల్ మంజూరు**

న్యూఢిల్లీ,**జనవరి 05 ఆంధ్ర ప్రగతి**

2020లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్న ఆరోపణలతో నమోదైన కేసులో విద్యార్థి నేతలు ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. వీరిద్దరూ దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. అయితే, ఇదే కేసులో ఐదేళ్లకు పైగా జైలులో ఉన్న గల్ఫిషా ఫాతిమా,మిగతా 2లో...

## జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో యూనివర్సిటీలదే కీలకపాత్ర

**వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు: మంత్రి నారా లోకేశ్**

**వీసీలు సంస్కరణల రాయబారులుగా పనిచేయాలన్న లోకేశ్**

**బోధన, ఉపాధి, పరిశోధనలపై వీసీలకు 5 కీలక సూచనలు**




అమరావతి,**జనవరి 05 ఆంధ్ర ప్రగతి**

వైస్ ఛాన్సలర్లు (వీసీలు) కేవలం పరిపాలన అధిపతులుగా మిగిలిపోకూడదని, విద్యారంగాన్ని నడిపించే నాయకులుగా, సంస్కరణల రాయబారులుగా పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. జ్ఞాన ఆధారిత సమాజాన్ని నిర్మించడంలో విశ్వవిద్యాలయాల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమీక్ష సమావేశంలో లోకేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.తన పాదయాత్రలో ఎంతో మంది యువతను కలిశానని, సర్టిఫైట్లు చేతిలో ఉన్నా ఉద్యోగాలు లేక గందరగోళంలో ఉన్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారుమిగతా 2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

**ప్రభుత్వ పటిషన్ కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం**



న్యూఢిల్లీ,**జనవరి 05 ఆంధ్ర ప్రగతి**

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు.మిగతా 2లో...

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

**శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిలీ**జనవరి 05 ఆంధ్ర ప్రగతి**

శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. మిగతా 2లో...



## ఓఎన్‌జిఎసి పైపులైన్‌లో గ్యాస్ లీక్

**భారీగా ఎగిసిపడ్డ మంటలు**

**-అప్రమత్తం అయిన అధికారులు**

అంబేద్కర్ కోనసీమ,**జనవరి 05 ఆంధ్ర ప్రగతి**

మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడ్డాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు.



## 'పోలవరం-నల్లమల'ను అడ్డుకుంటాం

**గోదావరి ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంఘించిన ఏపీ**

**అనుమతులివ్వరాదని వివిధ కేంద్ర విభాగాలకు లేఖలు**

**హరీశ్‌రావు లేఖను సీడబ్ల్యూసీ ఆమోదించలేదు**

**ఈనెల 12న సుప్రీంకు స్వయంగా హాజరవుతా**

**: నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్**జనవరి 05 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటా మని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తేల్చిచెప్పారు. సోమవారం శాసనసభ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు ముమ్మాటికి గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ)1980 అవార్డ్‌తో పాటు అంతరాష్ట్ర జల నిబంధనలను ఉల్లంఘించడ మేనని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ సీడబ్ల్యూసీ అంతర్గత సమాచారం కోసం పంపినది మాత్రమేనని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర జల హక్కులపై ప్రజల్లో గందరగోళం సష్టించేందుకుమిగతా 2లో...





## 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**రైతుల ఖాతాల్లో 9 వేల 300 కోట్ల రూపాయలు జమ**

**వైసీపీ దళారీ వ్యవస్థతో రైతులకు అనేక ఇబ్బందులు**

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

అమరావతి,**జనవరి 05 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్ర వ్యాప్తంగా ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మిగతా 2లో...

## ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి

**విశాఖపట్నం రిఫైనరీ అందుబాటులోకి కొత్త రెసిడ్యూ అప్‌గ్రేడేషన్**

**కేంద్రమంత్రి హర్దీపు సింగ్ పరి ట్వీట్‌కు సిఎం చంద్రబాబు రీ ట్వీట్**

అమరావతి,**జనవరి 05 ఆంధ్ర ప్రగతి**

ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి సాధించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖపట్నం రిఫైనరీ ఆధునికీకరణ ప్రాజెక్టు లో కొత్త రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మూడు రియాక్టర్లలో ఒకటిగా ఏర్పాటు అయిందని వెల్లడించారు. ప్రాంతీయ ఇంధన అవసరాలకు ఇది సమగ్ర పరిష్కారమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతమిస్తోందని తెలిపారు. దేశ ఇంధన భద్రత బలోపేతమే లక్ష్యంగా పని చేస్తోందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో...



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు బెయిల్ నిరాకరణ

(మొదటి పేజి తరువాయి)

మీరన్ హైదర్ సహా మరో ఆరుగురు నిందితులకు బెయిల్ మంజూరు చేసింది.

జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు వ్యతిరేకంగా ప్రాథమిక ఆధారాలున్నాయని, అందువల్ల చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (ఖ్యూాూా) సెక్షన్ 43ఔ(5) కింద బెయిల్ మంజూరు చేయడానికి నిబంధనలు అంగీకరించవని ధర్మాసనం స్పష్టం చేసింది. అల్లర్ల ప్రణాళిక, జన సమీకరణ, వ్యూహాత్మక ఆదేశాలు ఇవ్వడంలో వీరిద్దరి పాత్ర ఉందని ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలు సూచిస్తున్నాయని పేర్కొంది. ఈ కేసులో నిందితులందరి పాత్ర ఒకే స్థాయిలో లేదని, కుట్రలో వారి భాగస్వామ్యాన్ని బట్టి ప్రతి దరఖాస్తును విడివిడిగా పరిశీలించాల్సి ఉంటుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. మిగతా నిందితులతో పోలిస్తే ఉమర్, షర్జీల్ పాత్ర భిన్నంగా ఉందని వ్యాఖ్యానించింది.

అంతకుముందు ఢిల్లీ పోలీసుల తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఈ అల్లర్లు ఆకస్మికంగా జరిగినవి కావని, దేశ సార్వభౌమత్వంపై జరిగిన ఒక ప్రణాళికాబద్ధమైన దాడి అని వాదించారు. విచారణ ఆలస్యానికి నిందితులే కారణమని, వారు సహకరించడం లేదని ఆరోపించారు. గతంలో 2025 సెప్టెంబర్‌లోనూ ఢిల్లీ హైకోర్టు వీరి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన విషయం తెలిసిందే.

## ఓఎన్‌జిఎసి పైప్‌లైన్‌లో గ్యాస్ లీక్

(మొదటి పేజి తరువాయి)

సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్‌జీసీ సిబ్బంద్గి÷ర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

## ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి

(మొదటి పేజి తరువాయి)

తూర్పు తీర ప్రాంతం ప్రపంచస్థాయి ర్గి÷ల్గ÷నింగ్ హబ్‌గా అవతరించనుందని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'వేదికగా కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి పెట్టిన ట్వీట్‌ను రీట్వీట్ పెట్టారు సీఎం చంద్రబాబు. విశాఖపట్నం ర్గి÷నైరీలో రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ ఫెసిలిటీ విజయవంతంగా ప్రారంభమైందని కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి వ్యాఖ్యానించారు. దేశ ఇంధన భద్రత దిశగా భారత్ మరో కీలక మైలురాయి సాధించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఈ కీలక మౌలిక వసతి ప్రాజెక్టు ఆత్మనిర్భర్ భారత్‌కు బలమైన అడుగని చెప్పుకొచ్చారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రాజెక్టు అమలు అయిందని వివరించారు. పూర్తిగా దేశీయ సాంకేతికతతో నిర్మితమైన రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ ఫెసిలిటీ అత్యాధునిక ఇంజినీరింగ్ అద్భుతమని హర్దీప్ సింగ్ పూరి చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అత్యంత భారీ ఇంజినీరింగ్ బ్లాక్స్‌లో ఒకటని వెల్లడించారు. రియాక్టర్ల తయారీ, అసెంబ్లింగ్ పూర్తిగా భారత్‌లోనే జరిగిందని వివరించారు. సంవత్సరానికి 3.55 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేస్తుందని తెలిపారు. ఆధునిక రెసిడ్యూ హైడ్రోక్రాకింగ్ టెక్నాలజీ ద్వారా 93 శాతం దిగువ స్థాయి చమురును విలువైన ఉత్పత్తులుగా మారుస్తుందని అన్నారు. ప్రతి బ్యారెల్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి దేశ అభివృద్ధికి ఇంధనంగా వినియోగించవచ్చని తెలిపారు. తూర్పు తీరాన్ని ప్రపంచ స్థాయి రిఫైనింగ్ హబ్‌గా నిలబెట్టే కీలక ప్రాజెక్టు ఇదని వెల్లడించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

(మొదటి పేజి తరువాయి)

అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించా రంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎస్ఎల్పీలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రాధాకిషన్‌రావు, హరీశ్‌రావులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరీశ్‌రావు, రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కూడా చేపట్టారు. అయితే ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు అదే ఏడాది డిసెంబర్ 4న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ గత ఏడాది మార్చి 20వ తేదీన ఆదేశాలిచ్చింది. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జూన్ 18న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ పిటిషన్లను కొట్టివేసింది.

## మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక

(మొదటి పేజి తరువాయి)




తెలుగు భాషకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దేశంలో వందలాది భాషలు ఉన్నప్పటికీ ప్రాచీన హోదా పొందిన ఆరు భాషల్లో తెలుగు ఒకటని గుర్తుచేశారు. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో అత్యధికంగా మాట్లాడే నాలుగో భాష తెలుగు అని, ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వివరించారు. ఈ మహాసభలకు దాదాపు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకావడం తెలుగు భాష గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఆధునిక తెలుగు భాషకు పితామహుడైన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను తెలుగు జాతి ఎప్పటికీ మరువలేదని చంద్రబాబు కొనియాడారు. "'నేను తెలుగువాణ్ణి.. నాది తెలుగుదేశం' అని గర్వంగా చాటిచెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్' అని ప్రశంసించారు. 1985లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర విభజన తర్వాత రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భాషను సులభంగా పరిరక్షించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. "ప్రస్తుతం ఎన్నో కొత్త యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. మనం తెలుగులో మాట్లాడితే చాలు, అవి సమాధానం చెబుతున్నాయి. టైప్ చేయడం రాని వారు కూడా సాంకేతికత సాయంతో భాషను వినియోగించుకునే సౌలభ్యం ఏర్పడింది" అని వివరించారు.

తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, వాటిని భావి తరాలకు అందించేందుకు ఇలాంటి మహాసభలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి 3న ప్రారంభమైన ఈ మహాసభలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుంచి తెలుగు భాషాభిమానులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం: ఏపీ సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథగా కలుస్తున్నాయని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఎన్టీఆర్ ఎస్-ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

## 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

(మొదటి పేజి తరువాయి)

అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకోవాలని హితవుపలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్దాలు చెప్పుకుంటూ



పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగించు కున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఖరీఫ్‌లో 9 వేల 300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపే జమచేశామని చెప్పారు. ఇది ఎవరు ఊహించిన విధంగా చేశామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఒక భద్రత ఒక నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. రైతులు ధైర్యంగా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్ముకోగలం అనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వంలో కల్పించామని తెలిపారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ఆరు నెలలలోపు రైతాంగానికి డబ్బులు వేశారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు వదిలేసి వెళ్ళిపోయే వారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన బకాయిలు 16 వందల 74 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి బకాయిలు తీర్చిందని తెలిపారు.

-------------

## 'పోలవరం-నల్లమల'ను అడ్డుకుంటాం

(మొదటి పేజి తరువాయి)

బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కొట్టి పారేశారు. పోలవరం-నల్లమల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఆర్ఎంబీ, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో పాటు కేంద్ర జలసంఘం, పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖలకు లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయంతోపైన పేర్కొన్న సంస్థలన్నీ ఏకీభవించాయని పేర్కొన్నారు. డిసెంబర్ 4న కేంద్ర జల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖనే ఇందుకు నిదర్శనమన్నారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పోరాటం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్విని నియమించిందని తెలిపారు. సోమవారం జరగాల్సిన వాయిదాలు వచ్చే సోమవారానికి (జనవరి 12) వాయిదా పడ్డాయనీ, రిట్ పిటిషన్‌ను సూట్ పిటిషన్‌గా మార్చి దాఖలు చేయాలని కోర్టు సూచించినట్టు తెలిపారు. వచ్చే సోమవారం జరగనున్న వాదనలకు స్వయంగా తానే హాజరై మళ్ళీ స్టే ఆర్డర్ కోరతానని మంత్రి వివరించారు. ఈ విషయంపై రానున్న రెండు రోజుల్లో న్యాయవాదులతో ప్రత్యేకంగా మరో సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు అనుసరించాల్సిన వ్యూహాన్ని రూపొందిస్తామన్నారు.

రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను నిలువరించడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ పథకానికి బ్రేక్ పడిన విషయాన్ని తెలంగాణా సమాజం గుర్తుంచుకోవాలన్నారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పాలకులు జల వనరుల నిర్వహణలో ఘోరంగా విఫలమయ్యారని మంత్రి మండిపడ్డారు. వారి పాలనలో మాటలకు చేతలకు ఎక్కడా పొంతన లేదని విమర్శించారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని జూరాల నుంచి శ్రీశైలానికి, తుమ్మిడిహట్టి నుండి మేడిగడ్డకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని రీ-డిజైన్ చేయడం వంటి నిర్ణయాలు తెలంగాణా భవిష్యత్ తరాల మీద మోయలేని భారాన్ని గత ప్రభుత్వం మోపిందని విమర్శించారు. తమపై ఎవరెన్ని విమర్శలు చేసినా రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నీటి వాటాలను సాధించి తీరుతామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

## జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో యూనివర్సిటీలదే కీలకపాత్ర

(మొదటి పేజి తరువాయి).

అందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నానని తెలిపారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యలో ప్రధానంగా ఐదు అంశాలపై దృష్టి సారించాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకురావాలని, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్‌లు పెంచి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని సూచించారు.

౿డిగ్రీలు పూర్తిచేసినా ఉద్యోగం రాక మన విద్యార్థులు అమీర్‌పేటలో శిక్షణ పొందితే కానీ ఉద్యోగం సాధించలేకపోతున్నారు. ఇది విద్యార్థుల వైఫల్యం కాదు, మన సంస్థల వైఫల్యం౿ అని మంత్రి లోకేశ్ అన్నారు. పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రతి వారం విద్యార్థులతో నేరుగా మాట్లాడేందుకు ఃఓపెన్ హౌస్ః నిర్వహించాలని వీసీలను కోరారు. అందరి కృషితో రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయి సంస్థలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

ఉన్నత విద్యలో 5 సవాళ్లు

ప్రస్తుతం ఉన్నత విద్యారంగం ఐదు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోందని మంత్రి లోకేశ్ విశ్లేషించారు.

1. బోధన-అవసరాల మధ్య అంతరం: పరిశ్రమల అవసరాలకు, మనం బోధిస్తున్న పాఠ్యాంశాలకు మధ్య తీవ్ర వ్యత్యాసం ఉంది. దీనివల్ల మన డిగ్రీలకు అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గుతోంది. ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ సైతం ఎప్పటికప్పుడు తమ పాఠ్యాంశాలను పూర్తిగా మారుస్తోందని, మనం కూడా కాలానుగుణంగా సిలబస్‌ను నవీకరించాలని సూచించారు.
2. ఉద్యోగావకాశాలు లేని డిగ్రీలు: ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ వ్యవస్థలు సరిగా లేకపోవడంతో మన డిగ్రీలకు విశ్వసనీయత కొరవడుతోంది. మన వర్సిటీల నుంచి పట్టభద్రులైన విద్యార్థులు ఉద్యోగాలు సాధించలేకపోతుండగా, అమీర్‌పేటలో నాలుగు నెలల శిక్షణతో ఉద్యోగాలు పొందుతున్నారని, ఇది విద్యార్థుల వైఫల్యం కాదని, మన విద్యాసంస్థల వైఫల్యమని స్పష్టం చేశారు.
3. ప్రయోజనం లేని పరిశోధనలు: పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలుగా మారాలి. నీటికొరత, వాతావరణ మార్పులు వంటి సమస్యలకు వర్సిటీలు పరిష్కారాలు చూపాలి.
4. పరిపాలనా భారం: అధ్యాపకులు, వీసీలు బోధన కంటే పరిపాలనపైనే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు. ఈ పాత పద్ధతులు వీడి, అకడమిక్ ప్రమాణాలపై దృష్టి సారించాలి.
5. విద్యార్థుల అనుభవంలో లోపాలు: విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, మానసిక మద్దతు కొరవడుతోంది. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.



భవిష్యత్ కార్యాచరణ ఇదే

ఈ సవాళ్లను అధిగమించేందుకు పాత పద్ధతులను విడనాడి, విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. రాబోయే పదేళ్లలో రానున్న ఉద్యోగాల్లో 80 శాతం ఇప్పటికి తెలియని రంగాల్లోనే ఉంటాయని, అందుకు తగ్గట్టుగా యువతను సిద్ధం చేయాలన్నారు. పరిశ్రమలతో అనుసంధానం పెంచి, ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లను తప్పనిసరి చేయాలన్నారు. వర్సిటీలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను వినియోగించుకోవాలని, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇందుకు చక్కటి ఉదాహరణ అని తెలిపారు.

ఈ సమావేశంలో హెచ్ఆర్‌డీ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ౢ.మధుమూర్తి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ పాల్గొన్నారు.

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

(మొదటి పేజి తరువాయి)

ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ పక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు. ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీంకోర్టు (÷ూబూస।ప। అనీబీసబి)ను ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇక ఈ కేసులో దర్యాప్తు పూర్తిచేయడానికి సిట్‌కు కేరళ హైకోర్టు మరో ఆరువారాల గడువు ఇచ్చింది. జనవరి 19న ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికను న్యాయస్థానానికి సమర్పించనుంది.

------

## అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ నివాసంపై దాడి

(మొదటి పేజి తరువాయి)

వాషింగ్టన్,జనవరి5(ఆర్ఎన్ఎ): అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసంపై దాడి జరిగింది. ఒహాయోలోని ఆయన నివాసంపై సోమవారంనాడు ఈ దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దాడి జరిగిన సమయంలో జేడీ వాన్స్, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ దాడిలో ఆయన ఇంటి అద్దాలు పగిలాయి. వాన్స్, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి చేశారా, వేరే కారణం ఏదైనా ఉందా అనే దానిపై విచారణ జరుగుతోంది. ఈ ఘటనపై ఉపాధ్యక్షుడు కానీ, వైట్ హౌస్ కానీ వెంటనే స్పందించలేదు.

# ప్రతి అర్జీకి స్పష్టమైన పరిష్కారం చూపాలి

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 255 అర్జీలు, పిజిఆర్ఎస్ లో 139 దరఖాస్తుల స్వీకరణ.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 05:** ప్రజల సమస్యలను సీరియస్‌గా పరిగణించి ప్రతి అర్జీకి ఖచ్చితమైన పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, ఇతర అధికారులు జిల్లా నలుమూలల నుంచి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అదేవిధంగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సంబంధించి 255 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ వేదిక ద్వారా అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టమైన నిర్ణయాలతో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, అధికారులు మరింత బాధ్యతతో, చొరవతో మరియు వేగవంతంగా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. రీ-ఓపెన్ అయిన దరఖాస్తులు, ఎస్ఎల్ఏ గడువు మించిన అర్జీలు, వీఐపీ గ్రీవెన్స్‌లను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత కాలపరిమితిలోగా వాటిని క్లియర్ చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సమగ్ర కుటుంబ సర్వేను జనవరి నెలాఖరు నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సర్వేకు సంబంధించి సచివాలయ సిబ్బంది నిర్ణీత గడువులో పనులు పూర్తిచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొత్తపల్లి మండలంలో 31, పగిడ్యాల మండలంలో 43, ఆత్మకూరు (అర్బన్)లో 46, ఆత్మకూరు (రూరల్)లో 47, చాగలమర్రి మండలంలో 68, కోవెలకుంట్ల మండలంలో 78, కొలిమిగుండ్ల మండలంలో 15, బేతంచెర్ల మండలంలో కేవలం ఒక సర్వే మాత్రమే పూర్తయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఒక్కో సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ కనీసం 30 కుటుంబాల సర్వే పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించి, ఆర్డీఓలు, డిఎల్డీఓలు, స్పెషల్ ఆఫీసర్లు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ నారాయణరెడ్డి రుద్రవరం మండలం కొత్తూరు నుంచి గుండెంపాడు వరకు రహదారి సంబంధిత సమస్యపై జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత వివరాలు పరిశీలించి నివేదిక సమర్పించాల్సిందిగా వెంటనే తహశీల్దార్‌ను ఆదేశించారు.ఆత్మకూరు మండలానికి చెందిన రత్నమ్మ తన యావదాస్తిని కుమారులు స్వాధీనం చేసుకొని తన బాగోగులు పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షమ చట్టం ప్రకారం తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత కుమారులదేనని వారికి అవగాహన కల్పించి, ఆమె బాగోగులు చూసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆత్మకూరు ఆర్డీఓను ఆదేశించారు.దొర్నిపాడు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన మంగళి నాగేశ్వరరావు తాను వైకల్యంతో బాధపడుతున్నందున వైకల్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన 139 అర్జీదారుల సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# స్వచ్ఛ సంక్రాంతితో గ్రామాల ముఖచిత్రం మారాలి

**- పరిశుభ్రతపై సమగ్ర చర్యలు.489 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 05:** గ్రామాల రూపురేఖలను సుందరంగా తీర్చిదిద్దుతూ పరిశుభ్రతను మెరుగుపర్చే లక్ష్యంతో స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీలు కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో గత నెల 26 నుండి ఈ నెల 10వ తేదీ వరకు స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీలు కార్యక్రమం కింద 489 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో మురికి కాలువలను శుభ్రం చేయడం, పేరుకుపోయిన చెత్త నిల్వలు మరియు చెత్త దిబ్బలను తొలగించడం జరుగుతోందన్నారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ కొనసాగుతోందన్నారు. గ్రామస్థులు కూడ భాగస్వామ్యమై పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకొని గ్రామాల రూపురేఖల మార్పుకు సహకారం అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఇప్పటివరకు 480 గ్రామ పంచాయతీల్లోని 1,709 చెత్త దిబ్బలను శుభ్రం చేసి, 391 టన్నుల చెత్త నిల్వలను తొలగించామని తెలిపారు. అదేవిధంగా 599 పాడుబడ్డ దిబ్బలను తొలగించడంతో పాటు, 280 చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సమర్థవంతంగా పనిచేసేలా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే 531 నాడేపు తొట్టెలలో తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి నింపడం జరిగిందని, 250 వర్మీ కంపోస్ట్ కిట్లను నింపడం ద్వారా సుమారు 7,781 కిలోల వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి జరిగినట్లు కలెక్టర్ తెలిపారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించేలా శకటాలు ఏర్పాటు చేయాలి.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 05:**77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఇప్పటినుంచే ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కళాశాల మైదానం సుందరీకరణ, జెండా వందనం ఏర్పాట్లు ఆకర్షణీయంగా చేపట్టాలని నంద్యాల ఆర్డీఓ, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లను సూచించారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రతి కార్యక్రమం 15 నిమిషాల నిడివి గల నాలుగు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌కు సంబంధించిన ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఐ అండ్ పిఆర్ అధికారులను ఆదేశించారు. డీఆర్డీఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమ శాఖలు, అగ్నిమాపక శాఖతో పాటు అన్ని సంక్షేమ శాఖలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతిబింబించేలా శకటాలను ఆకర్షణీయంగా రూపొందించాలని సూచించారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులకు అప్పగించిన విధులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, జిల్లా అభివృద్ధిపై సందేశ నివేదికను పూర్తి స్థాయిలో సిద్ధం చేసేందుకు అవసరమైన సమాచారాన్ని డీఐపీఆర్ఓకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రికలను వేడుకలకు రెండు రోజుల ముందుగానే పంపిణీ చేయాలని డిఆర్ఓ ను సూచించారు. ప్రతి శాఖ నుండి ఉత్తమ సేవలు అందించిన ఇద్దరు ఉద్యోగుల పేర్లను మాత్రమే ప్రశంస పత్రాలకు సిఫారసు చేయాలని స్పష్టం చేశారు.

# జడ్పీ పాఠశాలలకు 500, గిరిజన పాఠశాలలకు 121 ముస్తాబు కిట్ల పంపిణీ.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 05:** పాఠశాల విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నంద్యాల జిల్లాలోని 235 జిల్లా పరిషత్ పాఠశాలలకు 500 ముస్తాబు కిట్లు, గిరిజన ప్రాంతాల పాఠశాలలు మరియు వసతి గృహాలకు 121 ముస్తాబు కిట్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 500 ముస్తాబు కిట్లను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డికి కలెక్టర్ అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిశుభ్రత అలవాట్లను చిన్న వయసులోనే అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ప్రతి తరగతి గదిలో "ముస్తాబు కార్నరు ఏర్పాటు చేసి కిట్ లో వున్న అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, హ్యాండ్ వాష్, శానిటైజర్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచాలని డీఈఓను ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండే విధంగా ఈ కిట్ల వినియోగం జరగాలని, పరిశుభ్రత పాటించే విద్యార్థులను "పరిశుభ్రత నాయకులు"గా నియమించి చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అలవాట్లను పర్యవేక్షంచే బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. అలాగే చేతులు కడుక్కునే సరైన విధానం, గోళ్లు కత్తిరించడం, జుట్టు శుభ్రత, మరుగుదొడ్డి వినియోగం వంటి అంశాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పొందడమే కాకుండా, ఇంటికి వెళ్లిన తర్వాత కూడా పరిశుభ్రతను ఎలా పాటించాలన్న విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించే విధంగా అవగాహన కల్పించబడుతోందన్నారు. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లోని వసతి గృహాలకు 121 ముస్తాబు కిట్లను అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డోన్, బేతంచెర్ల మున్సిపల్ కమిషనర్ల సహకారంతో మరో 50 కిట్లను గురుకుల పాఠశాలలకు అందజేస్తున్నామన్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ నుంచి 150 కిట్లు, వ్యవసాయ శాఖ నుంచి 30 కిట్లు సేకరించి బీసీ, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పరిశుభ్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ముస్తాబు" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, నూతన సంవత్సర సందర్భంగా పూల బొకేల స్థానంలో ముస్తాబు కిట్లను అందజేయాలని జిల్లా అధికారులకు సూచించగా, ఆ మేరకు అధికారులు స్పందించి ముస్తాబు కిట్లు అందజేయడాన్ని కలెక్టర్ అభినందించారు.

# ఏపీలో కొండెక్కిన కోడి..

## ఆకాశాన్నంటిన ధర



ఏపీలో కోడి మాంసం ధర కొండెక్కింది. కొత్త సంవత్సరం ఆరంభంలోనే వినియోగదారులకు షాకిస్తూ చికెన్ ధరలు ఆకాశాన్నంటాయి. గత మూడు నెలలుగా స్థిరంగా ఉన్న ధరలు, కేవలం రెండు వారాల వ్యవధిలోనే అమాంతం పెరిగాయి. గతంలో కిలో రూ. 260 వద్ద ఉన్న బ్రాయిలర్ చికెన్ ధర, ఇప్పుడు ఏకంగా రూ. 300 మార్కును తాకింది. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు చికెన్ కొనాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రస్తుతం మార్కెట్‌లో స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ. 300 పలుకుతుండగా, లైవ్ కోడి ధర రూ. 170కి చేరింది. ఫారం కోడి మాంసం కిలో రూ. 180, బండ కోడి మాంసం రూ. 280గా అమ్ముతున్నారు. రానున్న సంక్రాంతి పండుగ డిమాండ్, కోళ్ల ఉత్పత్తి తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. కోళ్ల ఫారాల్లో దాణా, రవాణా ఖర్చులు పెరగడం, ఇటీవల కోళ్లకు వ్యాధులు సోకడంతో రైతులు ఉత్పత్తిని తగ్గించడం కూడా ధరల పెరుగుదలకు దారితీసిందని చెబుతున్నారు.
గతేడాది బర్డ్ ఫ్లూ భయాలతో చికెన్ ధరలు పతనమైన సంగతి తెలిసిందే. అప్పుడు గరిష్ఠంగా కిలో ధర రూ. 285 దాటలేదు. కానీ, డిసెంబర్ చివరి వారం నుంచి ధరలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. డిసెంబర్ 21న కిలో రూ. 240గా ఉన్న ధర, ఇప్పుడు రూ. 300కు చేరడం వినియోగదారుల జేబులకు భారంగా మారింది.మరోవైపు, కోడిగుడ్డు ధర కూడా గత కొన్ని వారాలుగా రూ. 8.5 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. సంక్రాంతి వరకు చికెన్, గుడ్ల ధరలు తగ్గే అవకాశం లేదని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ధరల పెరుగుదలతో చాలామంది చికెన్‌కు బదులుగా చేపలు వంటి ప్రత్యామ్నాయాల వైపు మొగ్గు చూపుతున్నారు.

# రెవెన్యూ క్లినిక్స్‌తో ప్రజలకు వేగవంతమైన పరిష్కారం

**ఏడు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 255 దరఖాస్తుల స్వీకరణ.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 05:**జిల్లాలో రెవెన్యూ సంబంధిత సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో కలెక్టరేట్ ఆవరణంలో రెవెన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏడు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజల నుంచి మొత్తం 255 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం నిర్వహించిన ఈ రెవెన్యూ క్లినిక్స్‌కు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, రెవెన్యూ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత రెవెన్యూ డెస్కులలో నమోదు చేసి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలకు నేరుగా సేవలు అందిస్తూ రెవెన్యూ శాఖపై నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా సమస్యల పరిష్కారం పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి-9, అడంగల్ సవరణలకు సంబంధించినవి-64, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి - 48, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి-25, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించినవి-30, సర్వే, రీ-సర్వేకు సంబంధించినవి-52, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి-27 దరఖాస్తులు ఉన్నాయన్నారు. స్వీకరించిన అన్ని సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరిస్తామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి రెవెన్యూ క్లినిక్స్‌ను కొనసాగించి ప్రజలకు సత్వర న్యాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

# అభిరుచి మధును వడ్డే ఓబన్న జయంతికి ఆహ్వానించిన వడ్డెర నాయకులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:** సోమవారం నాడు నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జనవరి 11వ తేదీన పిజిఆర్ఎస్ ఆడిటోరియం భవనంలో అధికారికంగా జరగనున్న మొదటితరం స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు, వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలకు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు ను ఆహ్వానించడం జరిగింది. అఖిల భారత సేవా సమితి నంద్యాల జిల్లా కమిటీ మరియు నంద్యాల బిజెపి వడ్డెర నాయకులు బీజేపీ సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ చల్ల మద్దిలేటిఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగింది. అధ్యక్షులు వారిని మా ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి తప్పకుండా విచ్చేసి మమ్ములను సంతోషపరచవలసిందిగా కోరాము. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ వడ్డే బివిఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి కేతన సురేష్, ఆత్మకూరు నియోజకవర్గం ప్రెసిడెంట్ చల్లా వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుదారులకు విచారణ జరిపి..
# చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.!

## జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జనవరి 05:**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి లి78లి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. 1).ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి సుమారు 7,50,000/-రూపాయలు తీసుకొని డబ్బులు ఇవ్వకుండా ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసిందని నాకు న్యాయం చేయండని ఇందిరానగర్ ఒంగోలుకు చెందిన ఓబులేసు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2). ఎల్ఐసి నందు ఏజెంట్ గా పనిచేస్తున్న బి.లక్ష్మీనారాయణ నన్ను నమ్మించి 13 సంవత్సరాలకు గాను 1,87,365 కట్టించుకొని 13 సంవత్సరాల తర్వాత 1,06,271 రూపాయలు వస్తుందని ఇదే తీసుకోవాలని నన్ను బెదిరిస్తున్నాడు. నాకు న్యాయం చేయండని నంద్యాల సాయిబాబా నగర్ కు చెందిన కృష్ణ కుమార్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నువ్వు నాతో కాపురం చేయాలంటే అదనపుకట్నం తీసుకురావాలి లేదంటే బయటికి పో అని నా భర్త నన్ను శారీరకంగా మానసికంగా నిత్యం వేధిస్తున్నాడు నాకు న్యాయం చేయండని గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బాధితురాలు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 4). మా తల్లి కి సంబంధించిన రెండు ఎకరాల పొలాన్ని ఈడిగ. రామకృష్ణ కబ్జా చేసుకొని తన కొడుకు శివ గౌడు పేరు మీద ఎక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నాడని నాకు న్యాయం చేయండని డోన్ కోసం చెందిన ఈ.రామకృష్ణ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 5). జెసిబి తో నా కళ్ళల్లో చెట్లు పీకించి చేనుకు అడ్డంగా రాస్తా లేకుండా చేశారని నాకు న్యాయం చేయండని మిద్దూరు మండలం తలముడిపి గ్రామానికి చెందిన అంకిరెడ్డి జిల్లా ఎస్పీ కు ఫిర్యాదు చేశారు.

# తప్పుడు కేసులు బనాయించిన శిరువెళ్ల సిఐ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:**
నంద్యాల జిల్లా శిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ అమాయకులపై తప్పుడు కేసులు బనాయించడం తగదని సిరివెళ్ల సిఐపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కి ఫిర్యాదుతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ సిపిఐ ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి కే. భాస్కర్ రుద్రవరం సిపిఐ మండల కార్యదర్శి పి. బాల నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకా శిరువెళ్ల మండలం ఇసుకపల్లి గ్రామానికి చెందిన దళితుడు పాములేటి. తన మామగారికి సంబంధించిన ప్రభుత్వ భూమిలో ప్రోక్కులేనితో చదును చేస్తుంటే పక్క పొలానికి చెందిన తెలుగుదేశం నాయకుడు లక్ష్మకాంత్ తన పలుకుబడితో పోలీస్ యంత్రాంగాన్ని పిలిపించుకొని తప్పుడు కేసుతో చదును చేసేందుకు వచ్చిన మిషను పోలీస్ స్టేషన్ తరలించి. దళితుడు పాములేటిని ప్రోత్సహించాడని అనుమానంతో సిపిఐ ఇసుక పల్లె శాఖ కార్యదర్శి మధు. అతని అన్నలపై తప్పుడు కేసులు శిరువెల్ల సీఐ దస్తగిరి బాబు బనాయించడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. శిరువెళ్ల సిఐ దస్తగిరి బాబు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులకు అనుకూలంగా వ్య వహరిస్తూ చట్టాన్ని అధికార పార్టీ నాయకులకు చుట్టంలో చేయడము బాధాకరమని వెంటనే సిఐ దస్తగిరి బాబు పై చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితులపై బనాయించిన తప్పుడు కేసులను ఎత్తివేసి వారికీ న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కి విన్నవించడం జరిగిందని తెలిపారు.

# సిఐ మంజునాథరెడ్డి కి, ఎస్ఐ భూపాలుడు కు ఘనంగా సన్మానం.





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జనవరి 05:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం పలుకూరు గ్రామం వడ్డెర సంఘం పెద్దమనుషులు వడ్డెర యూత్ బనగానపల్లె సిఐ మంజునాథ్ రెడ్డికి నందివర్గం ఎస్ఐ భూపాలుడుకు ఘనంగా సన్మానం చేశారు. నూతన సంవత్సర మరియుసంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు బనగానపల్లె రూరల్ సిఐ మంజునాథరెడ్డి. మాట్లాడుతూ తప్పు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షంచే ప్రసక్తే లేదని మీకేమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తేవాలని వాటిని వెంటనే పరిష్కరిస్తానని గొడవలకు దూరంగా ఉండాలని గొడవల వలన కేసులు నమోదు అయితే మీ పిల్లల జీవితం నాశనం అవుతుందని గొడవలకు దూరంగా ఉండటం వలన మీ పిల్లల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని. మీ పిల్లలను మంచిగా చదివించుకొని మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆయన సూచనలు ఇచ్చారు. నందివర్గం ఎస్ఐ మాట్లాడుతూ.. తాగుడుకు దూరంగా ఉండాలని సాయంత్రం ఆరు అయిన తర్వాత పిల్లలు ఎక్కడ ఉన్నారు. ఏం చేస్తున్నారు పిల్లలు పిల్లలపైన ప్రత్యేక శ్రద్ధ వహించి వారిపైన తగు జాగ్రత్తలు తీసుకోవాలని. మనము సంపాదించిన సంపాదనలో 50 రూపాయలు ఖర్చు చేసి 50 రూపాయలు పొదుపు చేసి పిల్లల భవిష్యత్తుకు ఖర్చు పెట్టాలని ఆయన సూచనలు ఇచ్చారు.ద

# రమణీయంగా శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం



**ఎమ్మిగనూరు, జనవరి 05 ఆంధ్ర ప్రగతి**
ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో రమణీయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుడిసి కృష్ణమ్మ, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి తనయుడు ఎన్. రాజా రెడ్డి, వైసిపి జిల్లా సమన్వయకర్త బుట్టా రేణుక, ఎమ్మిగనూరు వైసీపీ ఇన్చార్జ్ రాజారెడ్డి, మురహరి రెడ్డి, రుద్ర గౌడు, తెలుగుదేశం జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి, పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్య ఆశీస్సులు పొందిన వీరు, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షంచారు. ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు,వైసిపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత కక్షలతో ఇద్దరి దారుణ హత్య

**ఎమ్మిగనూరు, జనవరి 05 ఆంధ్ర ప్రగతి** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కంధనాతిలో పాత కక్షల నేపథ్యంలో సోమవారం వెంకటేశ్, పరమేశ్ అనే ఇద్దరు వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ దాడిలో గోవింద్ అనే మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యర్థులు వేటకొడవళ్లతో దాడి చేసి ఈ హత్యలకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మరింత సమాచారం తెలియాల్సి ఉంది





# నంద్యాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్.

### పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన రాష్ట్ర మంత్రి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:**
నంద్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మైనారిటీ సంక్షమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం నాడు నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన ఆయన, సుమారు లక్షలాది రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు భూమి పూజలు నిర్వహించారు. అభివృద్ధి పనుల వివరాలు:మల్దర్ పేట: ఇక్కడ ఉన్న లేడీస్ కమ్యూనిటీ టాయిలెట్స్ వద్ద మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను నూతనంగా నిర్మించనున్న ఆర్.సీసీ అవుట్‌ఫాల్ డ్రెయిన్ పనులకు మంత్రి ఫరూక్ భూమి పూజ చేశారు.పద్మావతి నగర్ (13వ వార్డు) పట్టణ సుందరీకరణలో భాగంగా అలైన్ సోలి నుంచి పద్మావతి నగర్ ఆర్చ్ వరకు నూతనంగా నిర్మించనున్న డివైడర్ పనులకు శ్రీకారం చుట్టారు. నందమూరి నగర్ (37వ వార్డు): ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య మెరుగుదల కోసం కొత్తగా నిర్మించనున్న సీసీ డ్రెయిన్స్ (సిమెంట్ కాలువలు) నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మరియు వార్డు ఇన్చార్జిలు, వార్డు ముఖ్య నాయకులు, క్లస్టర్లు, బూతు ఇన్చార్జిలు, స్థానిక మున్సిపల్ అధికారులు మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో విజయవంతంగా అమలు కావాలి.

### చాబోలు గ్రామంలో 500 మందికి పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ.

### రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి రాజకుమారి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్, జనవరి 05:**
భూ సంబంధిత సమస్యలను పరిష్కరించి రైతులకు రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల రూరల్ మండలం చాబోలు గ్రామంలో మంత్రి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా (పిఎంఉఅభిమ్) పథకం కింద గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు, మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పల్లె పండుగఉ2.0లో భాగంగా ఏర్పాటు చేసిన మినీ గోకులాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, “మీ భూమి ఉ మీ హక్కు” కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలను పరిష్కరించి, పూర్తి వివరాలతో రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను అర్హులైన రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే చాబోలు గ్రామంలో 500 మందికి మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు భూమిపై పూర్తి హక్కు కల్పించడంతో పాటు భద్రత కూడా పెరిగిందన్నారు. గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు కోసం సొంత స్థలాన్ని దానం చేసిన దాతను మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజల సంక్షమం కోసం వ్యక్తిగతంగా ముందుకొచ్చి భూమి దానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా అందాల్సిన మౌలిక అవసరాలేనని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత విద్యాభివృద్ధి వైపు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశగా గ్రామ సర్పంచ్ చొరవ తీసుకొని, యువతను విద్య వైపు ప్రోత్సహించాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూసంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో తగ్గించాలనే ఉద్దేశంతో రీసర్వే ప్రక్రియను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. గతంలో సర్వే, విస్తీర్ణం, ఆన్లైన్ అడంగల్, అన్నదమ్ములు-దాయాదుల మధ్య వివాదాలు రెవెన్యూ లేదా సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే పరిష్కారం అయ్యేవని, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో రీసర్వే ఫేజ్ఉ2, 3, 4లను ప్రారంభించామని తెలిపారు. ఫేజ్ఉ4లో భాగంగా 30 గ్రామాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రీసర్వే పూర్తైన గ్రామాల్లో ప్రతి నెల 9వ తేదీలోపు ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నంద్యాల జిల్లాకు ఇప్పటివరకు 52,091 పాసు పుస్తకాలు అందగా, అందులో నంద్యాల నియోజకవర్గానికి చెందిన 10,244 పాసు పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. చాబోలు గ్రామంలో 500 మంది రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాసు పుస్తకాలలో ఏవైనా సమస్యలు ఉంటే మండల సర్వేయర్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రజల అభ్యర్థన మేరకు ఇప్పటికే కొంత మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన రహదారులను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు._స్సి_నాల్ గ్రామం మధ్యలో వెళ్తున్న ప్రాంతంలో రోడ్డు లెవెలింగ్ అవసరమని కోరగా, ఇరిగేషన్ అధికారుల ద్వారా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే జంక్షన్ ప్రమాద జోన్‌గా ఉన్నందున ఎన్హెచ్ఉ40 అధికారులతో చర్చించి తగిన భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామంలో గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటుకు ఆరు సెంట్ల భూమిని దానం చేసిన ముల్లా మొహమ్మద్ ఇలియాజ్‌ను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రత్యేకంగా అభినందించారు.





గ్రామాల్లో స్వచ్ఛ గ్రామ సభలు నిర్వహిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వ సంక్షమ పథకాల లబ్ధిని ప్రతి ఒక్కరూ పొందాలని గ్రామస్థులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ, మీ భూమిఉమీ హక్కు కార్యక్రమం ద్వారా జిల్లాకు ఇప్పటివరకు 52,091 పట్టాదారు పాసు పుస్తకాలు అందగా, అందులో 16 వేల పాసు పుస్తకాలను ఇప్పటికే పంపిణీ చేసినట్లు తెలిపారు._స్సి_నాల్ డిసి ఛైర్మన్ ఇలియాజ్ బాషా, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, రూరల్ తహశీల్దార్ శ్రీవాణి, చాబోలు గ్రామ సర్పంచ్ కడియం మౌనిక, నంద్యాల మండల టిడిపి కార్యదర్శి మండల గుర్రప్ప, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 05 జనవరి 2026






# నంద్యాలలో ఘనంగా అయోధ్య రామమందిరం ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 05:**

నంద్యాల పట్టణంలో స్థానిక ప్రథమ నంది దేవస్థానం ఆవరణంలో ఏర్పాటు చేసిన భారీ అయోధ్య రామ మందిరం ఎగ్జిబిషన్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మంత్రి ఎగ్జిబిషన్లోని వివిధ స్టాళ్లను సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ముఖ్యంగా పిల్లలకు వినోదాన్ని అందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. స్థానిక వ్యాపారులకు కూడా ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. అలాగే ఈ ఎగ్జిబిషన్లో అయోధ్యలో రామ మందిరం ఎలా ఉందో అలా సెట్ ఇక్కడ వేయడం జరిగిందని అక్కడికి వెళ్లలేని వారు ఇక్కడ ఈ నమూనాను చూసి రామ మందిరం ఇలా ఉంటుంది అని నంద్యాల ప్రజలకు పరిచయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు శ్రీను చౌదరి మాట్లాడుతూ ఎగ్జిబిషన్లో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన వినోదం అందిస్తున్నామని ప్రజలందరూ ఈ ఎగ్జిబిషన్ ని తిలకించి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, మిట్నాల రవి, ప్రముఖ పారిశ్రామికవేత రాజారామ్, జైలాన్, బోయ రామకృష్ణ, సాయిరాం, పిట్టల అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.








# రామానుజన్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో శ్రీ శాంతినికేతన్ విద్యార్థుల విశిష్ట ప్రతిభ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:**

నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్లో ఉన్న శ్రీ శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు రామానుజన్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. ఈ పోటీ పరీక్షలో ఆరవ తరగతి విద్యార్థి జి. సుశాంత్ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు, ఎనిమిదో తరగతి విద్యార్థి జె.సి. సంతోష్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. వారి విజయం విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన మరియు క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ సుధాకర్ సర్ విజేత విద్యార్థులను పతకాలు, మొమెంటోలు మరియు ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల కృషిని ఆయన ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ఈ ఒలింపియాడ్ను సమర్థవంతంగా నిర్వహించిన ఐఐటీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంచుతాయని ఆయన తెలిపారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఈ విజయానికి తోడ్పడ్డ వారందరికీ అభినందనలు తెలియజేశారు.






# క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించాలి: మంత్రి ఫరూక్.

### గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ కరపత్రాలు విడుదల చేసిన మంత్రి ఫరూక్.

### నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణ శిబిరాలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:**

భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణ పరీక్ష శిబిరాల కరపత్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆవిష్కరించారు. ఐఎంఏ నంద్యాల శాఖ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. నంద్యాల మహిళా వైద్య విభాగం మహిళలలో వచ్చే క్యాన్సర్లపై అవగాహన కల్పించి, అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. పరీక్షలు చేయించుకోవడానికి సంశయించాల్సిన అవసరం లేదని అన్నారు. ఎవరిలోనైనా ఉన్నప్పుడు ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. మంత్రి ఫరూక్ తో పాటు పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ‘సేవే స్ఫూర్తిగా, బాధ్యతే బాటగా’ సేవా కార్యక్రమాలు గత అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అన్నారు. మంత్రి ఫరూక్ గతంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కర్నూలులో క్యాన్సర్ ఆసుపత్రికి నిధులు కేటాయించి ప్రాజెక్టు ఆమోదించారని, ఇప్పుడు కర్నూలులో రాష్ట్రస్థాయి క్యాన్సర్ ఆస్పత్రి ప్రారంభమై అన్ని రకాల క్యాన్సర్ చికిత్సలు అక్కడ అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత డాక్టర్ శైలజ లు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ( సర్వైకల్ క్యాన్సర్) ను ప్రాథమిక దశలోనే గుర్తించడం కోసం నంద్యాలలో ఉన్న అన్ని స్త్రీ వ్యాధి నిపుణుల ప్రైవేట్ ఆసుపత్రులలో వారం రోజులపాటు 30 సంవత్సరాలు దాటిన మహిళలకు పాప్ స్మియర్ పరీక్షలు, హెచ్.పి.వి. డిఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఆర్థిక స్తోమత ఉన్నవారికి 70 శాతం రాయితీ తో వెయ్యి రూపాయలకే ఈ పరీక్షలు చేస్తామని, పేదలకు ఐఎంఏ తరఫున ఉచితంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ దుర్గాప్రసాద్, మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, అకాడమిక్ విభాగం కార్యదర్శి డాక్టర్ లలిత, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, డాక్టర్ వసుధ,ఐఎంఏ నంద్యాల పూర్వ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ విజ్ఞాన శాస్త్ర చరిత్రలోనే..

# సర్ ఐజాక్ న్యూటన్ అత్యంత గొప్ప శాస్త్రవేత్త.

**జనవరి 4, 1643 సంవత్సరం జననం. - మార్చి 31, 1727 సంవత్సరంలో 84 సంవత్సరాల వయసులో మరణం.**

**383 వ విజ్ఞాన వేత్త సర్ ఐజాక్ న్యూటన్ జన్మదినం.**



డా.జి .బాలస్వామి
న్యాయవాది మరియు ఫ్రీలాన్స్ జర్నలిస్టు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా :**
సర్ ఐజాక్ న్యూటన్ జనవరి 4, 1643 వ సంవత్సరంలో లింకన్ షైర్ కౌంటికీ చెందిన ఒక చిన్న కుగ్రామమైన వుస్థార్పే మగ్రో అనే గ్రామంలో జన్మించాడు. న్యూటన్ జన్మించే సమయానికి ఇంగ్లాండు ప్రపంచం అంతా పాటించే క్యాలెండర్ను పాటించకపోవడం మూలాన ఆయన జన్మదినం డిసెంబర్ 25, 1642గా నిక్షిప్తము చేయబడింది. న్యూటన్ తండ్రి చనిపోయిన మూడు మాసాలకు జన్మించాడు. నెలలు నిండక మునుపే పుట్టడం వలన పసికందుగా ఉన్నప్పుడు న్యూటన్ చాలా చిన్నగా ఉండేవాడు. న్యూటన్ తల్లి హన్నః అయ్స్కో ఆ పసికందు ఒక లీటరు పాత్రలో పట్టగలడని చెప్పినట్లు చరిత్రకారులు భావించినటువంటి విషయం చరిత్ర ద్వారా మనకు తెలుస్తుంది. న్యూటన్ కు మూడు సంవత్సరాల వయసు రాగానే ఆయన తల్లి సర్ ఐజాక్ న్యూటన్ని ఆమె తల్లి అయినా మార్జరీ అయ్స్కు సంరక్షణలో వదిలేసి వేరొక వ్యక్తిని బర్నెబస్ స్మిత్ ను పిల్లాడి అతనితో వెళ్లిపోయింది. చిన్నప్పుడు న్యూటన్ తన పెంపుడు తండ్రిని ద్వేషించే వాడు. అంతేకాకుండా అతని పెళ్లి చేసుకున్నందుకు అతని తల్లి మీద కూడా ద్వేషాన్ని పెంచుకున్నాడు. ఇదంతా కూడా ఆయన 19 ఏళ్ల లోపు అతను చేసిన పొరపాట్ల జాబితా నుండి వెల్లడి అయింది .ఒక ఆంగ్లేయ భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్త. ఒక సిద్ధాంతకర్త, తత్వవేత్త కూడా, ఈ ప్రపంచంలో అందరికంటే గొప్ప శాస్త్రజ్ఞుడని కొనియాడదగిన గొప్ప వ్యక్తి, ప్రకృతి సిద్ధమైన తత్వశాస్త్రం అది సైన్సుగా ఎలా పరిణామం చెందింది? అన్న అంశంపై ఆయన ఎనలేని కృషి చేశారు. అందువలనే ఆయనను ఆధునిక ప్రపంచం న్యూటన్ను సైన్సు పితామహుడిగా గౌరవిస్తుంది. 1687వ సంవత్సరములో ప్రచురితమైన ఆయన శాస్త్ర గ్రంథం ఫిల్సఫైజ్ నేచరలిస్ ప్రిన్సియా మాథెమాటిక్స్. సైన్స్ చరిత్రలో అత్యంత ముఖ్యమైన రచన ఈ గ్రంథములోనే గురుత్వాకర్షణ శక్తి గురించి సర్ ఐజాక్ ప్రతిపాదించిన మూడు గమన నియమాల గురించి ప్రశ్నించాడు. తర్వాత మూడు దశాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్స్ యొక్క దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తర్వాత ఆధునిక ఇంజనీరింగ్ కు కూడా ఈ గ్రంథమే పునాది అయింది. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనము భూమి మీద అయినా లేక ఇతర గ్రహాల మీదైన ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని ఆయన నిరూపించడం జరిగింది. దీనికి ఆధారంగా కేప్లర్ నియమాలకు గురుత్వాకర్షణ సిద్ధాంతాలకు గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపాడు. దీంతో సూర్య కేంద్రీక సిద్ధాంతంపై పూర్తిగా అనుమానం తొలగడమే కాకుండా ఆధునిక సైన్సు కొత్త పుంతలు తొక్కింది.



**యాంత్రిక శాస్త్రం, గురుత్వాకర్షణ, మరియు ప్రకృతిని విపరీతంగా ప్రేమిస్తూ గడిపేవాడు**

ఏడ్మాండ్ కాలే ఆర్థిక సహాయ సహకారంతో జులై 1687వ సంవత్సరంలో తన యొక్క ప్రిన్సిపియా ప్రచురించబడినది. ఈ పనిలో న్యూటన్ మూడు సార్వత్రిక నియమాల అంటే యూనివర్సల్ ఆఫ్ గ్రావిటేషన్ ని పేర్కొన్నాడు. ఇది ఒక విప్లవాత్మక ఆవిష్కరణగా చరిత్రలో నిలిచినది. ఈ యొక్క ప్రిన్సియా తో ఐజాక్ న్యూటన్ కు అంతర్జాతీయంగా గుర్తించబడ్డాడు. ఆయనకు స్విట్జర్లాంటి కి చెందిన గణిత శాస్త్రజ్ఞుడు నికోలస్ ప్యాటియో డి డ్యూలియర్ తో దగ్గర సంబంధం ఏర్పడింది. నికోలాస్ ప్రిన్సిపియా పుస్తకాన్ని తిరగ రాయడం మొదలుపెట్టాడు కానీ 1693 వ సంవత్సరంలో వారిద్దరి మధ్య సంబంధాలు చెదిరిపోవడంతో ఆ పుస్తకము బయటకు రానేలేదు అదే సమయంలో న్యూటన్ నాడీ వ్యవస్థ ఆరోగ్య పరిస్థితి దెబ్బతిన్నది. న్యూటన్ చరిత్ర చదివినప్పుడు బాల్యంలో ఆయన పడిన కష్టాలు చూసినట్లయితే మనకు అర్థం అవుతుంది.ఆ అబ్బాయికి మూడో సంవత్సరం వచ్చేసరికే తల్లి అతనిని అమ్మమ్మ దగ్గర వదిలేసి వేరే పెళ్ళి చేసుకొని వెళ్ళిపోయింది...చివరికి అమ్మమ్మ దగ్గరే ఆ పిల్లాడు పెరిగాడు...పెరిగే కొద్దీ తన సవతితండ్రిని, కన్నతల్లిని అసహ్యించుకుంటూ పెరిగాడు..పాఠశాల లో చదివేటప్పటినుండి ఒంటరిగా వుండటానికి ఇష్టపడేవాడు.ప్రకృతిని విపరీతంగా పరిశీలిస్తూ గడిపేవాడు. శూన్యంలోకి మౌనంగా చూస్తూవుండేవాడు..పిల్లలందరూ ఆటపాటలతో కాలక్షపం చేస్తుంటే తను మాత్రం..సైన్సు బుక్స్ ,వాటిలోని ప్రయోగలను చదువుతూవుండేవాడు... రాత్రిళ్ళు ఆరుబయట పడుకొని ఆకాశంలోని నక్షత్రాలను,చందమామనూ నిశితంగా పరిశీలిస్తూ. ఏవేవో లెక్కలు వేసుకుంటూ రాసుకుంటూ వుండేవాడు..ఒకరోజు యథలాపంగా ఒక ఆపిల్ చెట్టుక్రింద కుర్చొని ఏదో ఆలోచిస్తుండగా.దబ్బున అతని నెత్తినపడిన ఆపిల్ ను తీసుకొని ఒకసారి చెట్టును–ఆపిల్ ను మార్చి ,మార్చి చూసి, వెంటనే ఏదో స్ఫురించినట్లు గబగబా గదికి వెళ్ళి తను చంద్రుని గురించి రాసుకున్న నోట్ వంక తథేకంగా చూసుకొన్నాడు ఏదో అర్థమైనట్లు మొహం మీద ఒక సన్నని చిరునవ్వు తళుక్కున మెరిసి మాయమైపోయింది. .అతని పరిశీలన విజ్ఞాన శాస్త్రంలో ఒక మహా విప్లవానికి ఒక సిద్ధాంతంగా రూపుదిద్దుకోబోతుంది.. అది జూలై 1687 ఒక మహాచరిత్ర పునాదికి నాందిపలికనరోజు...ప్రకృతి ప్రేమికుడైన 33 యేండ్ల యువకుడు ‹ప్రిన్సిపియా–మేథమేటికా ‹అనే పుస్తకంలో మూడు సైథంతిక సిద్దాంతాలు ప్రతిపాదించాడు.అవి సంచలనం సృష్టించాయి. అతనిని ఆధునిక విజ్ఞానశాస్త్ర పితామహునిగా మార్చేసాయి.. అతను ప్రతిపాదించిన ‹గురుత్వాకర్షణశక్తి‹సిద్ధాంతం విజ్ఞానశాస్త్రాన్ని కొత్తపుంతలు తొక్కించింది..కొత్తగా యాంత్రికశాస్త్రం రూపుదిద్దుకుంది..విశ్వం మొత్తం ఆకర్షణ,వికర్షణ బలాలపై ఆదారపడివుందని విశ్వంలోని ప్రతి వస్తువు మరొక వస్తువును ఆకర్షిస్తుందని, చంద్రుడి భూమి చుట్టూ తిరగడానికి, పైకి ఎగరేసిన వస్తువులు భూమి మీద పడటానికి ,సూర్యుని చుట్టూ గ్రహాలు తిరగడానికి ఈ గురుత్వాకరణ శక్తే కారణమని ఆయువకుడు వివరించాడు.. ‹ఆ యువకుడే ప్రముఖ బౌతిక గణిత ఖగోళశాస్త్రవేత్త సర్ ఐజాక్ న్యూటన్ ‹ఈ రోజు గగనంలో విహరిస్తున్నామంటే రైట్స్ అంతరిక్షంలో తిరుగుతున్నాయంటే న్యూటనే కారణం..న్యూటన్ సిద్ధాంతం యూరప్ లో మహావిప్లవం తెచ్చిందని చెప్పవచ్చు.ఆయన ప్రకృతివాదను ఆదర్శంగా తీసుకొని చాలామంది తమ మతఛాందసవాదను వదిలి ‹ప్రకృతి ఆరాధకులు‹గా మారిపోయారు. మతసంస్కణోద్యమాలకు తెరతీశారు.. ఫ్రెంచ్ విప్లవానికి పరోక్షకంగా ఆయన సిద్దాంతాలు,పనిచేసాయి..యూరప్ లో చర్చి ప్రాబల్యం తగ్గింది.విజ్ఞానశాస్త్ర పరిశోధనలు ఊపందుకున్నాయి..శాస్త్రీయవిషయాలవైపు ప్రజలు నడవడం,ప్రారంభించారు. మానవ విజ్ఞానశాస్త్ర చరిత్రలోనే న్యూటన్ అత్యంత గొప్ప శాస్త్రవేత్తగా పరిగణింపబడుతాడు. మహానుభావుడు పుట్టినరోజుఈ రోజు (04-01-1643) అయితే ఆయన జన్మదినకాలం నాటికి ప్రపంచమంతా ఒకే క్యాలండర్ లేదు.అందుకే డిశంబరు 25 1642, ను కూడా ఆయన పుట్టినరోజుగా జరుపుకుంటారు. ఆయన ఇంగ్లాండులో నివాసము కొనసాగించాడు ఆయన జాతీయత ఇంగ్లీష్, అనేక రంగములలో ప్రావీణ్యుడు భౌతిక శాస్త్రం, గణితము, ఖగోళ శాస్త్రము, న్యాచురల్ ఫిలాసఫీ, ఆల్కెమీ, థియాలజీ రంగాలలో అగ్రగన్యుడుకావున ఆ మహావిజ్ఞానవేత్త సర్ ఐజాక్ న్యూటన్ గారికి నివాళులు అర్పించుదాం.

# ముఖ్యమంత్రుల ఏకాంత ఒప్పందాలతో

# సీమకు తీరని అన్యాయం..!

**వ్యక్తిగత ఒప్పందాలు కాదు. వెనుకబడిన ప్రాంతాల జీవనాధారం ముఖ్యం.**

**రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రాజెక్టుల బలి.**

**పోతిరెడ్డిపాడు నుంచి 120 టీఎంసీల తరలింపుపై సమగ్ర చర్చ జరగాలి.**

**ఇకనైనా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై రాయలసీమ ప్రజాప్రతినిధులు స్పందించాలి.**

**సీమ ప్రాజెక్టులపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి.**

**--- బొజ్జా దశరథరామిరెడ్డి**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 05:**
తెలంగాణ రాష్ట్రంలో అధికార పోరులో భాగంగా టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం పోటీ పడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను నిలిపివేయించడం అత్యంత దురదృష్టకరమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాజకీయ లబ్ధి పోరాటాల మధ్య రాయలసీమ దిక్కుతోచని స్థితిలోకి నెట్టబడుతోందని ఆయన అన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం రాష్ట్ర అసెంబ్లీలో "చంద్రబాబు నాయుడు తో ఏకాంత సమావేశంలో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయించాను" అని చేసిన ప్రకటన నేపథ్యంలో సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..

గతంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ "బేసిన్లు లేవు, బేసజాలు లేవూ రెండు తెలుగు రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలి" అని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి వివరించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని గుర్తు చేశారు. అదే సమయంలో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తామే నిలిపివేయించామని టీఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగంగా ప్రకటించిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో చేసిన ప్రకటన రాజకీయ ప్రకంపనలకు దారి తీసిందన్నారు. సాగునీటి అంశాలపై రెండు రాష్ట్రాలు చర్చించాలంటే ముందుగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపాలని చెప్పి దాని నిలుపుదల చేయించానని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయని అన్నారు. ఈ పరిణామాలను గమనిస్తే, ముఖ్యమంత్రులు పరస్పరం మాట్లాడుకునే అంశాలను వ్యక్తిగత ఒప్పందాల్లా నిర్వహిస్తున్నారన్న భావన కలుగుతోందన్నారు. అయితే వారు చర్చిస్తున్నవి రెండు వెనుకబడిన ప్రాంతాల జీవనాధారాలకు సంబంధించిన అంశాలని వారికి తెలియదని మేము భావించడం లేదన్నారు. ఈ విషయంలో సమాజం ముందు స్పష్టత ఉంచాల్సిన బాధ్యత ఉందని, ముఖ్యంగా రేవంత్ రెడ్డి గారు చేసిన ప్రకటన వాస్తవమా కాదా అనే విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పోతిరెడ్డిపాడుఉబనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ల నిర్మాణంలో అంజయ్య, ఎన్టీ రామారావు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి గార్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. పోతిరెడ్డిపాడుఉబనకచర్ల కాంప్లెక్స్ ద్వారా రోజుకు నాలుగు టీఎంసీల నీటిని తీసుకొని 30 రోజుల్లో 120 టీఎంసీల నీటిని తెలుగు గంగ, ఎస్సార్బీసీ, గాలేరుఉనగరి, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్, మద్రాస్ త్రాగునీటి అవసరాలకు అందించేలా అప్పటి నాయకులు నిర్మాణాలు చేపట్టారని వివరించారు.

అయితే ఈ కాంప్లెక్స్ పూర్తయినప్పటికీ, ఇక్కడి నుంచి పై ప్రాజెక్టుల ద్వారా పొలాలకు నీరు అందించే అనుబంధ నిర్మాణాలను పూర్తి చేయకపోవడం వల్ల 30 రోజుల్లో 30 టీఎంసీలకు మించి నీటిని నిల్వ చేసుకునే లేదా వినియోగించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ లోపాలను సరిచేస్తే రాయలసీమకు విస్తృత ప్రయోజనాలు చేకూరుతాయని స్పష్టం చేశారు. చిన్న చిన్న అడ్డంకులు తొలగించి మిగిలిన నిర్మాణాలు పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ అంశాలను పక్కనపెట్టి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పరిమిత ప్రయోజనాలే ఉంటాయని అభిప్రాయపడ్డారు. అవసరమైన అనుబంధ నిర్మాణాలు లేకపోతే తరలించిన నీరు కుందూ నది ద్వారా వరదలుగా మారి నెల్లూరు వైపు సముద్రానికి చేరే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా, రేవంత్ రెడ్డి సూచించినట్లుగా పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకాన్ని ఆపి చంద్రబాబు నాయుడు గోదావరిఉబనకచర్ల పథకాన్ని తీసుకొచ్చినా, మౌలిక వసతులు పూర్తికాకపోతే రాయలసీమ ప్రాజెక్టులకు నిలకడైన ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పోతిరెడ్డిపాడుఉబనకచర్ల కాంప్లెక్స్ ద్వారా 30 రోజుల్లో 120 టీఎంసీల నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు అందించే కార్యాచరణపై, రాయలసీమ ఎత్తిపోతల పథకం, గోదావరిఉబనకచర్ల అంశాలపై విస్తృతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం పనిచేస్తున్న ప్రజాసంఘాలను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించి, స్వేచ్ఛాయుతంగా చర్చ జరిగే వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. రాయలసీమ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, అధికార పార్టీ ఎవ్వరూ రాయలసీమ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, కరువు నుంచి ప్రాంతాన్ని ఆదుకునే దిశగా స్పష్టమైన నిర్ణయాలు తీసుకునేందుకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని మరొక్కసారి విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, బెక్కం చిన్న రామకృష్ణారెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, మహమ్మద్ పర్వేజ్, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, బిజ్జల కృష్ణమోహన్ రెడ్డి, పట్నం రాముడు, నిట్టూరు సుధాకర్ రావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి.

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 05:**
డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆద్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ గరికపాటి మల్లవదాని వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘణంగా నివాళి అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.శ్రీ గరికపాటి మల్లావధాని సెప్టెంబరు 18, 1899 – కొవ్వూరులో సీతారామయ్య, వెంకటసుబ్బమ్మ దంపతులకు జన్మించాడు.మన దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, సంస్కృతాంధ్ర పండితుడు. ఆయనజాతీయోద్యమంలో మహాత్మాగాంధీ స్ఫూర్తితో పాల్గొన్నాడు. ఆయన కవిగా పదుల సంఖ్యలో పుస్తకాలను రచించారు.ఆయన చదువు మానుకొని సహాయ నిరాకరణోద్యమంలో చేరి గ్రామ గ్రామానికీ పోయి జాతీయగీతాలు రాసి, పాడి, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉపన్యాసాలిచ్చి జనాన్ని మేలుకొలిపాడు.1930 లో గాంధీ పిలుపు విని ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు_ళ్ళాడు.1947 లో సర్ సి.ఆర్.రెడ్డి కాలేజీలో తెలుగుపండితులుగా చేరి పెక్కుమంది శిష్య ప్రశిష్యులను సంపాదించి విశిష్ట భాషా సేవ ఒనర్చినాడు. గరికపాటి మల్లావధాని జనవరి 5, 1985 స్వర్గస్తులైనారు.ఇటువంటి మహనీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# భగవద్గీత మానవుని జీవితంలో జీవనగీత.

**ఇంటింటికి భగవద్గీత కార్యక్రమం. -బాణాల లక్ష్మనారాయణ ఆచార్యులు.**





**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జనవరి 05:**సామాజిక సేవకులు బాణాల లక్ష్మ నారాయణార్యులు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణం, వడ్లవీధిలో వెలసిన శ్రీ కాళికామాత ఆలయం నందు ఇంటింటికి భగవద్గీత పేరుతో భగవద్గీత గ్రంథ వితరణ జరిగింది. ఉదయం ముందుగా గోపూజ, గణపతిపూజ, పుణ్యహావాచనం, శివ సహస్ర లింగార్చన, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణతో పాటు సాయంత్రం ఇంటింటికి భగవద్గీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులు కర్నూలు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు మార్కండేయాచారి, మారం భానుమూర్తి, విశిష్ట అధితులు యూనియన్ బ్యాంకు విశ్రాంత మేనేజర్ పరశురాముని రామకృష్ణ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, ఆర్. ఎస్.ఎస్. ఆత్మకూరు ప్రముఖ్ చిలకల వాసుదేవరెడ్డి పాల్గొని భగవద్గీత ఆవశ్యకత గురించి వివరించారు. భగవద్గీత జీవనగీతఅని, మృత్యుభయాన్ని తొలగించి, సన్మార్గాన నడిపింపచేసే శక్తి భగవద్గీతకు మాత్రమే ఉన్నదని చాటారు. ఈ కార్యక్రమంలో తర్లుపాటి మల్లికార్జున, తుపాకుల రాఘవాచారి బొల్లు చిన్న లింగమూర్తి, అనిల్ కుమార్, బొల్లు రాఘవేంద్ర, తిరుపతి సంస్కృత విద్యాపీఠం విద్యార్థిని బాణాల కావేరి, బాణాల చందన, తుపాకుల గిరిజాదేవి, బొల్లు సునయన, సురేఖ, సుమలత, లీలావతమ్మ, దుర్గతో పాటు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భగవద్గీత వితరణ అనంతరం భక్తాదులందరికీ అల్పాహార ప్రసాదాలను అందించారు.

## వైభవంగా శ్రీ ప్రథమనందీశ్వర స్వామి దేవస్థాన

# నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం.

## ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్.













**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 05:**
నంద్యాల పట్టణం చామకాలువ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షత్రం శ్రీ కేదారేశ్వరి దేవి సమేత శ్రీ ప్రమథ నందీశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డు) ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనారిటీ సంక్షమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు .శ్రీ ప్రమథ నందీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా సి.వి. చెలం బాబు మరియు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ నూతన చైర్మన్ సి.వి. చెలం బాబు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన పట్టణ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పురాతన చరిత్ర కలిగిన శ్రీ ప్రమథ నందీశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ధర్మకర్తల మండలి, రాజకీయాలకు అతీతంగా ఆలయ పురోభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ఆధ్యాత్మిక కేంద్రాలుగా వెలుగొందుతున్న ఇటువంటి ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు. అనంతరం నూతన పాలక మండలి సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, రామచంద్రరావు, శాంతి రాముడు, రామకృష్ణారెడ్డి, ఏవిఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు, పాణ్యం రామయ్య, మిద్దె ఉసేని, కండె శ్యామ్ సుందర్ లాల్, పసుపులేటి నారాయణ, రాజారాం మరియు టిడిపి నాయకులు, నంద్యాల పుర ప్రముఖులు, విద్యాసంస్థల అధినేతలు తదితరులు పాల్గొన్నారు

# అమెరికా మేరీల్యాండ్‌లో తెలుగు యువతి దారుణ హత్య

**మాజీ ప్రియుడు నివాసంలోనే నిఖితా రావు గొడిశాల మృతదేహం**

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు..**

**భారత్ ఎంబసీకి సమాచారం**





న్యూఢిల్లీ, **జనవరి 05 ఆంధ్ర ప్రగతి**
అమెరికాలోని మేరీల్యాండ్‌లో తెలుగు యువతి దారుణ హత్యకు గురైంది. హోవర్డ్ కౌంటీలోని ఎలికాట్ సిటీకి చెందిన తన మాజీ ప్రియుడు అర్జున్ శర్మ నివాసంలోనే నిఖితా రావు గొడిశాల (27) అనుమానాస్పదంగా మృతిచెంది కనిపించింది. కత్తిపోట్లతో అతని అపార్ట్‌మెంట్‌లో విగతజీవిగా పడి ఉండగా పోలీసులు కనుగొన్నారు. అయితే అంతకుముందే అమె మాజీ బాయ్‌ఫ్రెండ్ దేశం విడిచి పారిపోయాడు. దానికంటే ముందు నిఖిత కనిపించడం లేదని అతనే పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.నిఖిత కనిపించడం లేదని జనవరి 2వ తేదీన అర్జున్ శర్మ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చివరిసారిగా తనను తన అపార్ట్‌మెంట్‌లో డిసెంబర్ 31వ తేదీన సాయంత్రం చూశాడనని వెల్లడించారు. ఈ మేరకు సెర్చ్ వారెంట్ జారీ చేసిన అధికారులు.. అర్జున్ ఉండే అపార్ట్‌మెంట్‌లో జనవరి 3వ తేదీన సోదాలు నిర్వహించారు. అప్పుడే కత్తిపోట్లతో నిఖిత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 7 గంటల తర్వాత నిఖితను అర్జున్ చంపేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో అర్జున్ కోసం ఆరా తీయగా.. జనవరి 2వ తేదీ సాయంత్రమే భారత్‌కు వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అతడే నిఖితను హత్య చేసి దేశం విడిచి పారిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు.

అర్జున్ శర్మపై ఫస్ట్ డిగ్రీ, సెకండ్ డిగ్రీ మర్డ్ కేసుల కింద అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు హోవర్డ్ కౌంటీ పోలీసులు తెలిపారు. ఇండియాకు పారిపోయిన అర్జున్‌ను గుర్తించేందుకు ఫెడరల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల సాయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిఖిత హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని.. దర్యాప్తు కొనసాగుతున్నట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై భారత దౌత్య కార్యాలయం స్పందించింది. నిఖిత కుటుంబసభ్యులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నామని.. అవసరమైన అన్ని దౌత్య సహాయాలను అందిస్తామని వెల్లడించింది. స్థానిక అధికారులతో కూడా నిరంతరం ఫాలో అప్‌లో ఉన్నట్లు తెలిపింది. కాగా, నిఖిత కుటుంబ మూలాలు సికింద్రాబాద్‌లో ఉన్నట్లుగా ఆమె సోషల్‌మీడియా ఖాతాల ఆధారంగా తెలుస్తోంది. కానీ ఆమె భారత్‌లో ఏప్రాంతానికి చెందిన యువతి అన్నది మాత్రం కచ్చితంగా అధికారులు ప్రకటించలేదు.

-----------

# ఏపీ వర్సిటీల ర్యాంకులపై గవర్నర్ నజీర్ అసంతృప్తి...

**పనితీరు మెరుగుపర్చాలని వీసీలకు సూచన**

**ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఏపీ వర్సిటీల పనితీరు మెరుగుపడాలన్న గవర్నర్**

**టాప్ 100లో కేవలం రెండు విశ్వవిద్యాలయాలు మాత్రమే ఉండటంపై ఆందోళన**

**విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు రేత్తించేలా బోధన ఉండాలని సూచన**

**రాష్ట్రంలో అక్షరాస్యత తక్కువగా ఉండటంపై దృష్టి సారించాలని పిలుపు**




**జనవరి 05 ఆంధ్ర ప్రగతి**
జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాల పనితీరును తెలిపే ఎన్ఐఆర్ఎఫ్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉందని, ఈ పరిస్థితిని మెరుగుపరిచేందుకు వైస్ ఛాన్సలర్లు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. 2025 ర్యాంకింగ్స్ ప్రకారం రాష్ట్రంలోని 25 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో కేవలం ఆంధ్ర విశ్వవిద్యాలయం మాత్రమే టాప్-50లో, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టాప్-100లో స్థానం సంపాదించాయని, ఇది ఆందోళన కలిగించే విషయమన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు.ఈ సందర్భంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ.. cమన విశ్వవిద్యాలయాలు విద్యా పరిపక్వతలో వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ర్యాంకులు మన పనితీరును సమీక్షించుకుని, టాప్-100లో చోటు దక్కించుకోవడానికి ప్రయత్నించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయిc అని అన్నారు. విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలను పెంపొందించే వాతావరణాన్ని సృష్టించాలని, నాణ్యతను బయటి అవసరంగా కాకుండా సంస్థ అంతర్గత సంస్కృతిగా మార్చుకోవాలని సూచించారు.

స్వామి వివేకానంద చెప్పినట్లుగా విద్య అంటే మెదడులో సమాచారం నింపడం కాదని, మనసును సరైన మార్గంలో తీర్చిదిద్దడమని గుర్తుచేశారు. పాఠాలను కంఠస్థం చేయించే పద్ధతికి స్వస్తి పలికి, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించేలా బోధన ఉండాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ఉన్నత విద్య స్థూల ప్రవేశాల నిష్పత్తి (జీఈఆర్) 36.5గా ఉండి, జాతీయ సగటు (28.4) కన్నా మెరుగ్గా ఉండటం ప్రశంసనీయమని గవర్నర్ అన్నారు. అయితే, జాతీయ గణాంకాల నివేదిక ప్రకారం రాష్ట్ర అక్షరాస్యత శాతం జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, తొలి తరం అభ్యర్థుల అవసరాలపై విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.cడాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లుగా, విద్య అంతిమ లక్ష్యం నైపుణ్యం, నిపుణత కలిగిన మంచి మనుషులను తయారు చేయడమే. విశ్వవిద్యాలయాలు కేవలం బోధనా కేంద్రాలుగా కాకుండా, విజ్ఞానాన్ని సృష్టించే ఇంజిన్లుగా మారాలి. పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందిc అని గవర్నర్ పేర్కొన్నారు. పారదర్శకమైన నిర్ణయాలు, జవాబుదారీతనంతో విశ్వవిద్యాలయాల విశ్వసనీయతను కాపాడాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. cఆదర్శ ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు వంతెనలుగా నిలిచి, భవిష్యత్తులో వారు సొంతంగా వంతెనలు నిర్మించుకునేలా ప్రోత్సహిస్తారుc అన్న నికోస్ కజాంత్జాకిస్ మాటలను గవర్నర్ ఈ సందర్భంగా ఉటంకించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మానవ వనరుల బలోపేతంపై ఆధారపడి ఉందని, ఈ లక్ష్య సాధనలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షంచారు.

# బంగ్లా ఘటనలతో క్రికెట్‌కు ముడిపెట్టవద్దు

**అలా అయినే హసీనాను వెనక్కి పంపండి**

**ఎంఐఎం అధినేత ఓవైసీ డిమాండ్**



హైదరాబాద్, **జనవరి 05 ఆంధ్ర ప్రగతి**
బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రిలీవ్ చేయాలని దాని సహ యజమాని బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ రాజకీయాలను, క్రీడలను కలపొద్దని హితవు పలికారు. ఇప్పుడు ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రెహ్మాన్‌కు మద్దతుగా నిలిచారు. అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడి తర్వాత మనం పాకిస్థాన్‌తో ఏషియా కప్ క్రికెట్ ఆడాము. మీరు బంగ్లాదేశ్ పేసర్‌ను వెనక్కు పంపించేశారు. ఓ బంగ్లాదేశీ మహిళ ఇండియాలో నివసిస్తోంది. ఆమెను కూడా వెనక్కు పంపండి. ఎందుకు ఆమెను ఇండియాలోనే నిలిపి వేశారు? బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఇండియాకు ముఖ్యం. చైనా, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌లో యాక్టీవ్‌గా ఉన్నాయి. మనం దాని గురించి కూడా బాగా ఆలోచించాలి' అని అన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో 2024 జులై, ఆగస్టు నెలల్లో జరిగిన మారణహోమానికి కారణం అప్పటి ప్రధాని షేక్ హసీనానేనంటూ ఆమెను ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్-1 దోషిగా తేల్చింది. హసీనాకు మరణ శిక్ష విధించింది. హసీనాకు మరణ శిక్ష వేయడాన్ని ఆమె కుటుంబసభ్యులు తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఇంతకు తెగించారని మండిపడ్డారు. తన తల్లి ఇండియాలో క్షేమంగా ఉంటుందని ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జోయ్ స్పష్టం చేశాడు.

# గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

**తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం**



అమరావతి, **జనవరి 05 ఆంధ్ర ప్రగతి**
అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేశ్ కుమార్ ఆదేశించారు.

# గవర్నర్ నజీర్‌కు లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు




అమరావతి **జనవరి 05 ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఆరోగ్యం ఆరోగ్యంతో మరింత కాలం జీవించాలన్నారు. దేశానికి మరిన్నీ ఏళ్ల పాటు సేవా చేయాలన్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్ మరింత కాలం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. రాజ్యాంగంపై లోతైన అవగాహన, జ్యూడిషియరీలో విశేష అనుభవం ఆయనకు ఉందన్నారు. గవర్నర్ గారి స్థిరమైన నాయకత్వంలో రాష్ట్రంలో సాధికారతతోపాటు ప్రజాస్వామిక సంస్థలు బలోపేతం అవుతాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా గవర్నర్‌కు లోకేశ్ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలకు ఆర్థిక భరోసా ఇస్తున్నాం

**సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన మంత్రి కందుల**



**భీమవరంజనవరి 05 ఆంధ్ర ప్రగతి :** ప్రజారోగ్యానికి ఆర్థిక భరోసానిచ్చి, ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఆరోగ్యకోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. సోమవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో అనారోగ్యం బారిన పడిన 61 మంది బాధితులకు రూ.44,80,458 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా 57 మందికి రూ.31,80,458 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ.3 లక్షల చొప్పున ముగ్గురికి రూ.9 లక్షల ఆర్థిక సాయం, అదే విధంగా రూ. 4 లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమన్నారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో ఇంతవరకు సీఎం సహాయ నిధి కింద 556 మందికి రూ.4 ,09,17,825 లబ్ది చేకూర్చామని వెల్లడించారు. పేదరికం, అనారోగ్యం ఉంటే మనిషి బలహీనపడతాడని, ఇలాంటి సందర్భంలో వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందించిన డబ్బును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులుండి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నవారికి ప్రభుత్వం తోడుంటుందని భరోసా నిచ్చారు.

# స్విమ్మింగ్ షూట్ కోసం నీళ్లలోనే ఉండిపోయా

## రాజాసాబ్ సినిమాపై మాళవికా మోహనన్



సినీ ప్రియులకు పెద్ద పండగ సంక్రాంతి ఈ యేడాది 'ది రాజాసాబ్'తో మొదలుకానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కానుంది. ఇప్పటికే పాటలు, ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేయగా తాజాగా మాళవికా మోహనన్ కొన్ని విషయాలు పంచుకున్నారు. 'నటీనటుల మధ్య సన్నివేశాలు బాగా రావాలంటే కెమిస్ట్రీ ముఖ్యం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు, నాకు మధ్య చాలా సన్నివేశాలు ఉన్నాయి. ఇందులో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర. నా సోలో సీన్ ఒకదాన్ని మూడు రోజులు పెద్ద స్విమ్మింగ్‌పూల్‌లో షూట్ చేశారు. ఆ మూడు రోజులు దాదాపు రోజుకు 10 గంటలు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. నామీద మొసలి దాడి చేస్తున్నట్లు నటించాల్సిన సీన్. ఒకవైపు చలికి చర్మం మొత్తం మొద్దుబారిపోతున్న ఫీలింగ్ కలిగేది. అదే సమయంలో మొసలి దాడి చేస్తున్నట్లు ఎక్స్‌ప్రెషన్స్ పెట్టాలన్నారు. ఆ నీళ్లు కూడా దారుణంగా ఉన్నాయి. అందరూ అందులోకి దిగి షూట్ చేస్తున్నారు. పెయింట్, కెమికల్స్, వాడిపారేసిన వస్తువులు అన్నీ అందులో ఉన్నాయి. ఆ నీటిలోనే 3 రోజులు షూట్ చేశాం. అదొక వింత అనుభవం' అని మాళవికా మోహనన్ అన్నారు. ఇకపోతే హారర్ ఫాంటసీ కామెడీ చిత్రంగా 'రాజాసాబ్' రానుంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదని దర్శకుడు మారుతి తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఆడియన్స్ వింటేజ్ ప్రభాస్‌ను చూస్తారని చెప్పారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కనిపించనున్నారు. సంజయ్‌దత్, బొమన్ ఇరాని, జరీనా వహబ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.





# జన నాయగన్... భగవంత్ కేసరికి కాపీయా?

విజయ్కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'జన నాయగన్' తెలుగులో జన నాయకుడు సంక్రాంతి కానుకగా జనవరి 9న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పుడు దీని విడుదలకు ముందు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్ వన్‌లోకి వచ్చింది. 'జన నాయగన్' బాలకృష్ణ 'భగవంత్ కేసరి'కి రీమేక్ అంటూ ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఈ రెండు సినిమాల దర్శకులు స్పందించినప్పటికీ వీటికి చెక్ పడలేదు. మరికొన్ని రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పుడు అందరూ 'భగవంత్ కేసరి'ని చూసేస్తున్నారు. దీంతో అమెజాన్ ప్రైమ్‌లో ఉన్న ఆ చిత్రం రెండేళ్ల తర్వాత ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్1లోకి వచ్చేసింది. ఈ రీమేక్ వార్త ప్రచారం జరుగుతుండడంతో దర్శకుడు హెచ్.వినోద్ ఇటీవల స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు' అని అన్నారు. అలాగే 'భగవంత్ కేసరి' తెరకెక్కించిన అనిల్ రావిపూడి కూడా ఈ ప్రచారంపై మాట్లాడారు. 'విజయ్‌ను నేను రెండు, మూడుసార్లు కలిశాను. మేము చాలా విషయాలు మాట్లాడుకున్నాం. 'జన నాయకుడు' కథ ఏంటనేది ఆ సినిమా విడుదలైన తర్వాతే మీకు అర్థమవుతుంది' అని చెప్పారు. ఇక విజయ్ చివరి సినిమా కావడంతో దీనిపై అందరిలో ఆసక్తి నెలకొంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా సిద్ధమవుతోన్న ఈ మూవీలో విజయ్ సరసన పూజాహెగ్డే కథానాయికగా కనిపించనున్నారు.




# ఎన్టీఆర్ లెవల్‌కు తగ్గట్లుగా ప్రశాంత్ నీల్ ప్లాన్



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేస్తున్నాడు అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అందుకే ఈ మూవీకి సంబంధించిన చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. ఈ సినిమాను పూర్తిగా ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కించాలని ప్రశాంత్ నీల్ గట్టిగా నిర్ణయించుకున్నారట. తన అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆయన ఎక్కడా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావడం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న డిటైలింగ్ వరకు కూడా పర్ఫెక్షన్ కావాలనే ఆలోచనతో ప్రతి సీన్‌ను తెరకెక్కిస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ కూడా దీనిని అత్యంత ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా తీసుకుంది. ఇటీవల నిర్మాత రవి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడం కూడా ఈ సినిమాపై క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పే ఉదాహరణగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా కొత్త షెడ్యూల్ మొదలైంది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన పాత్రల మధ్య కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. అంతేకాదు, ఎన్టీఆర్‌తో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా ఈ షెడ్యూల్‌లోనే తెరకెక్కించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ షెడ్యూల్ పూర్తయ్యాక ఎన్టీఆర్ మరోసారి విదేశాలకు వెళ్లనున్నారని తెలుస్తోంది. అక్కడ జరిగే షెడ్యూల్‌తో సినిమా టాకీ పార్ట్ దాదాపుగా పూర్తవుతుందని టాక్. గ్రాండ్ స్కేల్‌లో, భారీ యాక్షన్ ఎపిసోడ్‌లతో ఈ మూవీని ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా అందించేందుకు టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంటర్నేషనల్ లెవల్లో సెట్ అయ్యే కథకు ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారట. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ గత సినిమాల్లో హీరో ఎలివేషన్స్, మాస్ యాక్షన్‌కు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో కేవలం హీరోయిజం మాత్రమే కాకుండా బలమైన ఎమోషన్స్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటనలోని ఎమోషనల్ డెప్త్‌ను కొత్త కోణంలో చూపించాలనే ప్రయత్నంలో ప్రశాంత్ నీల్ ఉన్నారు.

# పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ నుంచి ఆసక్తికర పోస్ట్...

## పవన్ కల్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంలో కొత్త దశ ప్రారంభం అంటూ ప్రకటన






పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తన మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంలో మరో కొత్త అ ద . ా య ఁ ా ని ్ర ప్రారంభించబోతున్నారా?... ఇప్పుడు సోషల్ మీడియాలో ఇదే హాట్ టాపిక్. ఆయన సొంత నిర్మాణ సంస్థ ఃపవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ః సోమవారం ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేసింది. 2026 జనవరి 7వ తేదీన ఈ కొత్త దశకు సంబంధించిన ప్రకటన వెలువడనుందని ఆ పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈ పోస్టర్‌లో జపాన్ జెండాను తలపించేలా ఎర్రటి సూర్యుడి నేపథ్యంలో ఒక ఃకటానాః (జపనీస్ కత్తి) నిలువుగా కనిపిస్తోంది. ఌపవన్ కల్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంలో ఒక కొత్త దశౘ అనే ఆంగ్ల వాక్యంతో పాటు ః07-01-2026ః తేదీని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ డిజైన్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

పవన్ కల్యాణ్‌కు యుద్ధ విద్యలతో ప్రత్యేక అనుబంధం ఉన్న విషయం తెలిసిందే. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఆయన, తన తొలి చిత్రాలైన ఃతమ్ముడుః, ఃబద్రిః, ఃజానీః వంటి సినిమాల్లో మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. చాలా సందర్భాల్లో ఆయన తన ఫైట్ సీన్లను స్వయంగా డిజైన్ చేసుకున్నారు.

కొత్తవారిని ప్రోత్సహించేందుకు స్థాపించిన పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ నుంచి చాలా కాలం తర్వాత ప్రకటన రావడంతో ఇది సినిమానా లేక మరేదైనా ప్రాజెక్టా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. యువత కోసం మార్షల్ ఆర్ట్స్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారని గతంలో వార్తలు వచ్చిన నేపథ్యంలో, బహుశా దానికి సంబంధించిన ప్రకటన కావచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. అయితే ఈ ప్రకటన వెనుక అసలు విషయం ఏమిటో తెలియాలంటే జనవరి 7 వరకు వేచి చూడాల్సిందే.

# శర్వా సంక్రాంతి మూవీ.. సాలిడ్ డీల్ ఫిక్స్ ?

శర్వా సంక్రాంతి మూవీ.. సాలిడ్ డీల్ ఫిక్స్ అయిందా? టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్.. ఇప్పుడు నారీ నారీ నడుమ మురారి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కంప్లీట్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమా.. సంక్రాంతికి కానుకగా థియేటర్స్ లో రిలీజ్ అవ్వనుంది. జనవరి 14వ తేదీన గ్రాండ్ గా విడుదల కానుంది.అయితే ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి. కచ్చితంగా కామెడీతో సినిమా క్లిక్ అవుతుందని అంతా ఆశిస్తున్నారు.

ముఖ్యంగా శర్వానంద్ కు సంక్రాంతి పండుగ ఇప్పటికే రెండు సార్లు కలిసొచ్చింది. రన్ రాజా రన్, శతమానం భవతి సినిమాలు కూడా పొంగల్ కే వచ్చి మంచి హిట్స్ గా నిలిచాయి.దీంతో ఇప్పుడు నారీ నారీ నడుమ మురారికి కూడా సంక్రాంతి సెంటిమెంట్ రిపీట్ అవుతుందని అంతా అంచనా వేస్తున్నారు. అయితే రిలీజ్ కు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు మేకర్స్. అందులో భాగంగా సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ ను రీసెంట్ గా అమ్మేశారని వార్తలు వస్తున్నాయి. సాలిడ్ అమౌంట్ తో డీల్స్ ఫిక్స్ చేసుకున్నారని వినికిడి.

ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో.. శర్వానంద్ మూవీ డిజిటల్ రైట్స్ కు గాను రూ.17 కోట్లు చెల్లించిందని వినికిడి. ఆ తర్వాత శాటిలైట్ హక్కుల కోసం జీ తెలుగు రూ.3 కోట్లు చెల్లించిందని సమాచారం. ఆడియో రైట్స్ కు రూ.2.50 కోట్లు వచ్చాయని తెలుస్తోంది. దీంతో నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా మేకర్స్ రూ.22.5 కోట్లు అందుకున్నారట.

అయితే నారీ నారీ నడుమ మురారి మూవీకి పాజిటివ్ టాక్ వస్తే.. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురుస్తుంది. సంక్రాంతి సీజన్ కాబట్టి.. సినిమా క్లిక్ అయితే మంచి లాభాలు అందుకోనున్నారు మేకర్స్. ఎందుకంటే టాక్ తో సంబంధం లేకుండా పొంగల్ సీజన్ లో వసూళ్లు వస్తాయి. అలాంటిది సినిమా హిట్ అయితే ఇంకా చెప్పనక్కర్లేదు.ఇక సినిమా విషయానికొస్తే.. రామ్

